


'ప్రశస్తమైన లంక పొగాకు చుట్టలు అమ్మబడును'

బోర్డు దగ్గర ఆగాడు ఒక వ్యక్తి

షాపులో ముగ్గురు వ్యక్తులూ అతనివేపు చూశారు

మడత నలగని మాసిన సిల్కు-చొక్కా, ఎమ్మెల్యే పంచె ధరించాడా వ్యక్తి. గిరజాల జుట్టు లోతైన కళ్లు చేతిలో ఫిడేలు పెట్టె.

'నిజంగా మంచి చుట్టలేనా ఇక్కడ అమ్మేవి?' అని సందేహం వచ్చిన వాళ్లాగ బోర్డు వేపు దీక్షగా చూస్తున్నాడతను

—ఇచ్చట గుంటూరుజిల్లా చేబ్రోలు పొగాకుతో తయారుచేసిన చుట్టలు, గోదావరి లంకల పొగాకు చుట్టలు, రాస్ప్‌బెరీ, హవానా రకములు విదేశీ చుట్టలు మొదలైన పలు రకముల చుట్టలు హోల్‌సేల్ మరియు రిటైల్‌గా అమ్మబడును ధరలు సరసము—

అని బోర్డు రెండో పేరాలో వుంది

మూడో పేరాలో ఇంకొంచెం చిన్న శరాలతో - ప్రశస్తమైన మద్రాసు నశ్యము ఇచ్చట కంపెనీ ప్యాకింగులలో లభించును—అనుంది

వచ్చిన వ్యక్తి అన్ని సందేహాలు తీరి

# 'ముగ్గురు మూర్ఖులు' చెప్పిన సినిమా కథ!



ముగ్గురు మూర్ఖులు చెప్పిన అనగనగా ఒక తండ్రి నవల ఇప్పుడు అదే పేరుతో చలనచిత్రమై మీ ముందుకొస్తోంది నిర్మాత, కథకుడు మహేష్. సి. యస్. రావు దర్శకుడు. ఆ చిత్రంలోని ఓ చిత్రమయిన సన్నివేశం తాలూకు ఛాయా చిత్రం ప్రక్కనుంది.

* నట్టు దుకాణంలోకి నడిచాడు

'చుట్టలు కావాలా బాబూ'

వచ్చిన వ్యక్తి తల నిలువుగా ఆడించి, జేబులో చిల్లర తడుముకొని 'పది చుట్టలిస్తారా' అన్నాడు భీతిగా

దుకాణంలో ముగ్గురున్నారు ఒక ఆసామీ పట్టు చొక్కా వేసుకుని దానిమీద జరీ ఖండువా వేలాడేశాడు అతను చిరునవ్వు నవ్వేడు

మిగతా ఇద్దరూ మాట్లాడేరు

'పదేనా?'

'మీరేదో టోకు బేరం తగిలిస్తారనుకున్నాం బాబూ'

'పోనీ ఒక కట్ట తీసుకోరాదాసార్?'

'కట్టలో ఎన్నుంటాయి?'

'పాతిక'

'పాతికంటే పాతిక్కాదు ఇరవయెనిమిదుంటాయి'

'తక్కువివ్వరా?'

'లేదండి'

హఠాత్తుగా జరీఖండువా ఆసామీ కలగజేసుకున్నాడు 'పోనీ కట్టవిప్పి పది ఇవ్వండిరా'

వచ్చిన వ్యక్తి పది చుట్టలు పుచ్చుకుని డబ్బులిచ్చేడు

'చిల్లరగా అమ్ముతారని రాసుంది, బోర్డు మీద' అంటూ అతను ఓ చుట్ట వెలిగించేడు ఇంకో చుట్ట తీసి షాపు యజమానిలా ఉన్న అతనికి అందించబోయాడు

'ఒద్దు సార్'

'అలవాట్లేదా?'

'అలవాట్లేక కాదు ఒద్దుంచండి'

వచ్చిన వ్యక్తి చిరునవ్వుతో తొమ్మిది చుట్టలూ కమీజు పక్క జేబులో పెట్టేశాడు 'మిఠాయి దుకాణం పెట్టాడు చూశారూ, రామయ్య అతను మిఠాయి తినడు మీ మా చుట్టల దుకాణం పెట్టేరు కాని చుట్ట కాల్చడానికి మొహమాట పడుతున్నారు'

'అమ్ముకునే వాస్తువు వాడుకుంటే యెలాగ సార్?'

'అలాగనుకుంటే బట్టలు కొట్టు వాళ్ళంత యేమైపోవాలి?' అని చిరునవ్వు నవ్వేడు చుట్టలు కాలుస్తున్న వ్యక్తి 'అయితే చిల్లర బేరం లేదన్న మాట పాపం నాకోసం కట్ట విప్పేరు

'చిల్లరగా అంటే సింగిలు కట్ట అన్న మాటండి టోకు అంటే పాతిక్కట్టలూ యాభై కట్టలూ ఆ విధంగా—'

'పోనీ మిగిలిన డబ్బు లిచ్చేస్తాను, ఆ విప్పిన కట్ట ఇచ్చెయ్యండి నా మూలంగా మీకెందుకు నష్టం?'

'అబ్బెబ్బే, అదేపాటి నష్టమండి— అయినా అవీ మీలాగే ఎవరో కొనుక్కుపోతారు'

మళ్ళీ రెండు దమ్ములు లాగేడు వచ్చిన వ్యక్తి 'షాపు పెద్దదేనే! అని బెంచీమీద కూచున్నాడు


# యు. యస్. ఏ.

## 15 రోజులు, రు. 9,500/-

# యూరోప్

## 21 రోజులు, రు. 8,500/-

సుందరదృశ్యాల వీక్షణ సౌకర్యమేగాక, హోటలులో బస,
శాకాహార భోజనంతో సహా భోజన సదుపాయాలు సమకూర్చబడును

మీ ప్రయాణ తేదీలకి, ఇతర వివరాల కొరకు

**Travelexpress**

ట్రావెల్ ఎక్స్‌ప్రెస్

హోటల్ అప్సర, 6-134, వాల్తేర్ మెయిన్ రోడ్,

విశాఖపట్టణం - 530 002

ఫోన్స్ 2016 & 3172

షాపు పెద్దదే అద్దాల బీరువా ఒకటి ఓ వేపుంది రెండో వేపూ మూడో వేపూ వున్న గోడలకి ఫిక్స్ చేసిన షెల్ఫు లున్నాయి అన్నిటినిండా రకరకాల చుట్టల కట్టలు లేబిల్సు అంటించి పాకింగు చేసి వున్నాయి నశ్యం డబ్బాలు సైజువారీగా పేర్చున్నాయి పైన సీలింగు ఫాన్ తిరుగు తోంది షావుకారు కాగితాలు ముందేసుకుని లెడ్జర్ ఒకటి తణిఖీ చేసుకుంటున్నాడు

వెనక వేపు గోడకి చిన్న రెక్క తలుపు లున్నాయి ఫేక్టరీ—అని ఇంగ్లీషులో వో బోర్డూ 'అనుమతి లేనిదే లోనికి రారాదు' అని తెలుగున ఒకటీ వున్నాయక్కడ

'ఏ మాత్రం వుంటుం దేమిటి, వ్యాపారం

'ఏ మాత్రమో యేమండి పది పది హేను వే లుంటుందండి?'

'ఏమిటి, చుట్టలే?'


# ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

## ప్రవేశ రుసుములేదు! మీరు తప్పక బహుమతిని పొందగలరు!

సహాయము కొరకు నమూనా మొత్తం 72

| | | |
|---|---|---|
| 23 | 22 | 27 |
| 28 | 24 | 20 |
| 21 | 26 | 25 |

మొదటి బహుమతి రాజ్ దూత్ మోటారు సైకిలు లేక టెలివిజన్ సెట్, రెండవ బహుమతి ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమేరా, మూడవ బహుమతి (100) రు 275/- విలువగల టోయో జపాన్ మోడల్ 3 బాండ్ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ సగం ధరకే! ప్రతి కుటుంబానికీ జీవితకాలపు బహుమతి.


| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది.

21 (ఇరవై ఒకటి) నుండి 29 (ఇరవై తొమ్మిది) వరకు గల అంకెలను ఖాళీ గదులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 75 (డెబ్బైఅయిదు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పూరించవలెను. ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించవలెను బహుమతి గెలిచినవారు పోస్టేజి, పాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను ఎంట్రీలు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని పంపవలెను ఫలితములకొరకు 45 పైసల స్టాంపులు పంపవలెను.

ముగింపు తేది 30-8-74 ఫలితముల తేది 31-8-74

Director, WELFARE AGENCIES (MJM - 75)
P O Box No 1358, Delhi-6



'జ్యోతి మేనేజింగ్ ఎడిటర్ శ్రీమతి లీలావతీ రాఘవయ్యగారి కుమార్తె చి॥ శాంతిసిరికి, శ్రీ కొసరాజు సుబ్బారావుగారి ప్రధమపుత్రుడు చి॥ రవీంద్ర బాబుకు, మద్రాసులో మే 19 న వివాహం జరిగింది ఆ సందర్భంలో ఉపన్యసిస్తున్న మహాకవి శ్రీశ్రీ. వివాహకార్యక్రమాన్ని నిర్వహించిన ఆంధ్రప్రభ వారపత్రిక సంపాదకులు విద్వాన్ విశ్వంగారుకూడా చిత్రంలో వున్నారు

---

'కాదండి రూపాయలండి'

'ఏడాదికా?'

'ఏడాదికైతే ఏం గిట్టుతుందండి నెలకే!'

'అయ్ బాబోయ్! అంటే, పైవూళ్ళకి పంపుతారా?'

'లేకపోతే? ఈ వూళ్ళో అంత అమ్మకం వుందా? అదిగో ఆ కాయితాలన్నీ పైనించి వచ్చిన ఆర్డర్సేనండి'

'ఓ!'

మరెండు దమ్ములు లాగి, వచ్చిన వ్యక్తి లేచాడు, 'ఊళ్లో కొంచెం పనుందండి, వెళ్తాను' అన్నాడు

'అయ—'

'నా ఫిడేలు పెట్టె ఇక్కడ పెట్టి వెళ్ళొచ్చాండి? మళ్ళీ వొచ్చి తీసుకుంటాను—'

'అయొ, దానికేముందండి అలాగే ఆ మూల బల్లమీద పెట్టండి రాత్రి ఎనిమిది లోగా ఎప్పుడొచ్చినా సరే—'

'అబ్బె అంతవరకూ యెందుకు—వో గంటలో రానూ?'

* * *

అరగంట అయింది

'ఏమండీ—చేబ్రోలు పొగాకు చుట్టల దుకాణమంట, ఇదేనా?' అంటూ వచ్చాడు,

ఒక వ్యక్తి

పొడుగ్గా వున్నాడు బట్టతల చేతిలో నలుచదరం ఆకారంగా వ్యాపించగల కేన్వాస్ సంచీ వుంది

'దయచేయండి, ఇదే—'

'మాది క్రిష్ణాపురమండి మా బావగారి కక్కడ కొట్టుంది మీ దగ్గిరేగా, కొనేది ఆయన?'

'ఎవరు, సుబ్బయ్యగారా?'

'మరే'

'బాగున్నారండి సుబ్బయ్యగారు?'

'ఏం బాగులెండి ఎడంచెయ్యింకా స్వాధీనంలోకి రాలేదు'

'అలాగా, అదెప్పట్నుంచండి?'

'పదిహేనురోజులవటంలా — మీకు తెలుసన్నాదే'

'సుబ్బయ్యగారు తెలీకపోడ మేంటండి కాని ఇలా అని తెలీదు అందుకే గావును, కిందటిమాటు కూడా ఎవర్నో పంపేరు'

'పెద్ద కట్టలు కావాలండి రెడీగా వున్నాయా?'

'ఓ! ఏమాత్రం కట్టించమంటారు?'

'ఆయనగారైతే యాభై కట్టలు తెమ్మని రాశాడు పైకం అంత తేలేదు ఇరవై కట్టండి'

'ఆయనగారి దగ్గర్నుంచి ఉత్తరం వుంటే యాభై సప్లయ్ చేస్తామండి పైకావి కేముంది, మేం వసూలు చేసుకుంటాం—'

'అలా వద్దులెండి నా కెందు కొచ్చిన గొడవ ఇరవై కట్టండి చాలు.'

డబ్బుఇవ్వడం జరిగింది ఇరవై పెద్ద కట్టలు నీట్‌గా ప్యాక్‌చేసి సంచిలో పెట్టాడు కుర్రాడు

ఈ లోపుగా వచ్చిన ఆసామీ షాపులో కొంచెం పచార్లుచేసి మూల బల్ల మీద వున్న ఫిడేలు పెట్టెమీద చెయ్యేశాడు

'మీరు ఫిడేళ్ళు కూడా అమ్ముతున్నారా?' అని సరదాగా నవ్వేడతను

'అబ్బే, లేదండీ ఇంతకు ముందే ఎవరో చుట్టలు కొనుక్కొని మళ్లీ వస్తానని అక్కడపెట్టి వెళ్లాడు'

వొచ్చిన వ్యక్తి స్వతంత్రంగా ఫిడేలు పెట్టె తెరిచి ఫిడేలు బయటికి తీశాడు. 'బాగానే వుందే - వాయించాడా?'

లేదన్నట్టు తలవూపారు కుర్రాళ్ళిద్దరూ.

పెద్దమనిషి ఫిడేలు తీగలు సెట్‌చేసి వాటిమీద కమాను నడిపించి కుంయ్ కుంయ్ మనిపించాడు మొదట నింపాదిగా శబ్దం ఎలావుందో చూడ్డానికి వాయించినట్టు కానిచ్చి తరవాత మంచి విద్వాంసుడి ధోరణిలో ఫిడేలుని గుండెకి అనించి కళ్లుమూసుకొని రెండునిమిషాలపాటు నాద సృష్టి చేసేడు పరవశించి, కళ్లు తెరిచి కమానూ ఫిడేలూ సెట్లో పెట్టేసి మళ్ళా కళ్ళుమూసుకొని ఫిడేలుకి నమస్కారం చేసేడు

'మంచి సరుకు జెర్మనీది ఇప్పుడిలాంటివి రావడం లేదు శాన్నాళ్ళనించి ఇలాంటిది కొందామనుకుంటున్నాను అమ్మితే బాగుణ్ణు' అన్నాడు

షాపులో వారెవరూ మాటాడలేదు

'ఎక్కడుంటాడు, ఆయ నెవ రో? తెలుసా?' అనడిగాడు మళ్లీ

'ఏమాత్రం వుంటుందండి,?' అని షాపు యజమాని అడిగాడు

'ఏమాత్రమో యేమండి? అయిదు వేలుంటుంది, ఎంత చచ్చు సంభావనైనా' అని మళ్లీ పెటెటెరిచాడు ఆసామీ 'ఈ వుడ్ - ఇది ఇచ్చే నాదం దేశవాళీ సరుక్కెలా గొస్తుందండి? సామాన్యమైంది కాదిది ఏ ద్వారం వెంకటస్వామినాయుడు గారింట్లోనో కొట్టేసివుంటాడు తప్ప- అసలిక్కడ ఇలా వదిలేసేదంటే ఆ దౌర్భాగ్యుడెవడో, దీని విలువ, పవిత్రత తెలిసినవాడిలా లేడు!'

షాపులో ముగ్గురూ ఆశ్చర్యంగా చూశారు

'ఆయనెవడో మళ్ళా వస్తాడంటారా! వస్తే నన్ను కలవమని చెప్తారూ, కాస్త? పోనీ, నే నిక్కడ వోగంటకూర్చోనా?'

దానికి షాపులో వాళ్ళెవరూ ఏమీ అన్లేదు

'ఆల్‌రైట్ నేను హోటల్ తిరుమలాలో మూటఒకటో నెంబర్ రూమ్‌లో వుంటాను కొద్దిగా చెప్పండి అతనొస్తే-' అని వెళ్లాడతను

* * *

ఒకగంట అయింది

ఫిడేలు గల ఆసామీ వచ్చి 'సారీ - అరగంటలో వొచ్చేద్దా మనుకున్నాను ఆలస్యమైపోయింది' అన్నాడు

తిన్నగా మూలబల్ల దగ్గరకెళ్ళి 'థాంక్సండీ ఈ లంపటాన్ని మీ రింతసేపూ వుంచినందుకు' అని ఫిడేలుపెట్టెతీసుకొని వెళ్ళిపోబోయేడు


గ్రామ్స్ Etarsee

ఫోన్స్ { ఆఫీస్ 35970 / రెసిడెన్స్ 446593 }

# లలితా ఏజన్సీస్

65, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు-1

ప్రొప్రయిటరు డి జయశంకర్

మా వద్ద

లేబరేటరీ, యిండస్ట్రియల్, టెక్స్‌టయిల్స్ కెమికల్స్

డైస్ దొరుకును

'మాట - ఆగండి' అని షాపు యజమాని ఆపాడు 'మీ ఫిడేలు అమ్మేస్తారా?'

'అబ్బే లేదండీ - అక్కడా అక్కడా పాఠాలుచెప్పి పొట్ట పోసుకుంటున్నాను దీన్ని కాస్తా అమ్మేసుకుంటే ఏమిటి తినాలి?'

'అదికాదు లెండి' షాపు యజమాని చిరునవ్వుతో అన్నాడు 'మంచిబేరం వచ్చిందనుకోండి వదిలేస్తారా?

'ఎంతమంచి బేరమైనా వదిలెయ్యాలి, నా బతుకుతెరువే అమ్మేసుకుంటానా?'

'ఎవరైనా - మాటవరసకి అంటున్నాననుకోండి - ఓ ఐదువందలిస్తామని వచ్చేరనుకోండి-'

'మీ పిల్లలకి సంగీతం చెప్పిస్తున్నారా యేమిటి?

షాపాయన చిరునవ్వు నవ్వాడు

'సరే కానివ్వండి సరస్వతీకటాక్షం'

ఐదువందల రూపాయలు చేతులు మారాయి

* * *

'నాదతరంగ శాస్త్రిగా రున్నారా?'

'నేనేనండి ఏంపని? వీణా వయొలిన్ ఏమైనా కొంటారా?'

'కొనడం కాదండి వయొలిన్ ఒకటుంది ధర కడ్తారని'

'తియ్యండి'

'ఇది - పాపం ఎవరో బతుకు జరక్క ఇచ్చేస్తానంటున్నాడండీ చవగ్గావస్తే కొందామని—'

'వందరూపాయ లివ్వచ్చండి'

'అంతే నంటారా?'

'కాకపోతే మరో పది చేతులోపెట్టండి అంతకంటా లేదు'

'నూట పాతికయినా చెయ్యదంటారా?'

'చెయ్యడానికి ఏముంది? ఏదో బతుకు గడవక ఇస్తున్నా డన్నారుగా, పిల్లలకి వయొలిన్ చెప్పిస్తారుగావును అలాంటప్పుడు నోపదిరూపాయలు అటైతేనేం, ఇటైతేనేం ఇచ్చెయ్యండి నూట పాతిక్కిమించి ఏమీ ఇవ్వబోకండి'

* * *

'ఈ హోటల్లో నూట ఒకటో నెంబర్ రూమ్‌లో-'

'ఇలారండి ఇలారండి-'

'నవ్వుతారేం-నూట ఒకటో నెంబర్ రూమ్‌లో అని అడిగితే-'

'ఏంలేదు లెండి ఆ యమ్మాయి మా హోటల్లో దిగినప్పట్నుంచి ఆమెకీ ఖాళీ లేదు మా హోటలుకీ ఖాళీలేదు-'

'అమ్మాయా?'

అవునండీ-సామ్రాజ్యం అని - రాజమండ్రి రికార్డింగ్‌డాన్స్ ట్రూప్‌లోది - ఆమెకోసం గాదూ మీరొచ్చింది?-'

'నూట ఒకటో రూమేనా?'

'అవునండీ - ఇవాళ అనకాపల్లి నూకాలమ్మ తిర్నాలకి వెళ్ళింది రేపు సాయంకాలం దిగుతుంది రేపొచ్చి మాట్లాడుకోండి'

* * *

కొన్నేళ్ళుండాలిగాని ఎన్ని అమ్ముతున్నార్రా బాబూ!'

★★★